# పాతకథ



## రుక్మిణి

త్రాడు—

పది సంవత్సరాలకు ముందు- నేను కొత్తగా టీచరుగా అపాయింటయి స్కూల్లో చేరిన రోజులు కొత్త కాబట్టి, కాలేజీనుండి, ఆశయాలనుండి అపుడే బయటపడ్డవాణ్ని కాబట్టి నా ఆలోచనలు వేరుగా ఉండేవి।

విద్యార్థులు చెడిపోవడానికి అతి ముఖ్యమైన కారణం ఉపాధ్యాయులేనని నా గట్టి నమ్మకం। వాళ్ళని సరైన త్రోవలో, ఉంచడంలో గురుతరమైన బాధ్యత "మాదీ" అని ఇంకో నమ్మకం।

అయితే—

విద్యార్థుల మీది తెగబడి పేము బెత్తాలతో...పిడి గుద్దులతో, తీవ్రమైన శిక్షల ద్వారా వాళ్ళని సరిచేయాలన్న కొంత మంది ఉపాధ్యాయులకూ నాకూ బద్ధ వైరం। శిక్ష కేవలం శారీరకమైనది. నువు కొట్టిన దెబ్బల తాలూకు బాధ

తగ్గిన మరుక్షణం తిరిగి సమస్య మొద టికే వస్తుందని నా గట్టి నమ్మకం।

నా ఆలోచనలు తెలిసిన కొందరు సీనియర్ టీచర్లు నన్ను ఎగతాళి పట్టించే వాళ్ళు। మరీ నా వయసు వాళ్ళయితే "మానసిక తత్త్వవేత్త" అనీ "బుద్ధ దనీ" పరిహాసం చేసేవాళ్ళు। అయినా నా నమ్మకం నాది।

ఓరోజు—

పదవతరగతిలో సైన్సుపాఠం చెబు తున్నాను ఒకటికి పదిసార్లు చెప్పి బొమ్మలు గీయించి, నాకున్న ప్రావీణ్యా న్నంతా చూపి, నాకున్న జ్ఞానాన్ని వాళ్ళకు పంచాలనే పట్టుదలతో ఉన్నాను। ముఖ్యంగా వెనక బెంచీలో మొహంమీదికి పడే పొడవైన జుత్తుతో ఎవర్నీ లెక్కచేయని చూపుల్తో... టీచ ర్లందర్నీ ఆటలు పట్టించే రామారావు అనే పిల్లవాడికి పాఠం ఎక్కించాలని నా ప్రయత్నం।

అపుడే జరిగిందో గమ్మత్తు!

"బొమ్మలేశావా?" అడిగాను నేను

"లేదు।"

"కూచోనే సమాధానం చెబుతావేం? లే... నిలబడు।"

"నిలబడను।"

నేను నివ్వెరపాటును కప్పిపుచ్చుకని "బొమ్మ వేయాలి— రోజూ చెబు తున్నాను।"

"నా ఇష్టం— నేను వేయను। ఏం చేస్తావో చేసుకో।" అనే 'ఛాలెంజీ' కనిపించింది వాడి చూపులో— సమాధానంలో। లోపలనుండి లావాలా కోపం ఉబుకుతున్నా బయటపడనీయ కుండా చాలా సౌమ్యంగా చెప్పాను

"చూడు రామారావ్। నువు స్కూలుకు వచ్చింది చదువుకోవడానికి। చదువుకుంటే నువ్వు ప్రయోజకుడివి అవుతావని మీ తల్లిదండ్రులు నిన్ని క్కడికి పంపించారు. వాళ్ళ ఆశలు సఫలం చేయడం నీ ధర్మం। చదువు కుంటే నీకే హాయిగా గడిచిపోతుంది"

నేను పాఠం ఆపి చాలాసేపు హిత బోధ చేశాను।

అంతా విని కూర్చునే నావేపు వాడో నిర్లక్ష్యమైన చూపు విసిరాడు। వాడి ప్రక్కనున్న వాళ్ళు నెమ్మదిగా నవ్వు తున్నారు.

"నాకంతా తెలుసు! మీకనవసరం!"

వాడి మాటలతో నా వళ్ళు మండి పోయింది। అప్పటిదాకా నిలుపు కుంటున్న నిగ్రహం సన్నగిల్లుతోంది అప్రయత్నంగా నా కుడిచేయి వాడి ఎడమ చెవిని పట్టుకుంది వాడు ఛటు క్కున తలెత్తి నావేపు చూశాడు।

"నీకు మర్యాదగా చెబుతున్నాను చక్కగా పాఠం విని, సరిగా చదివితే నీకే మంచిది నువు—"

"ముందు నా చెవి వదలండి।"

"—వినాలి! లేకపోతే నేనూరు కోను, అర్థమైందా?"

"ముందు చెవి వదలండి? మీరు మర్యాదగా మాట్లాడ్డం నేర్చుకోండి!"

విసురుగా వాడి సమాధానం విని నేను చేయి వదిలేశాను! వాడికేసి పరీక్షగా చూశాను ఆవేశంతో సతమతమయాను వాన్ని కొట్టడం నాకో లెక్కలోనిది కాదు అయినా నిగ్రహించుకుని ఊరుకున్నాను!

"నువు క్లాసులో ఉండడానికి వీల్లేదు!"

"సంతోషం! ఎవడూ 'సీ' పాఠం వినబోవడంలేదు!"

వాడు పుస్తకం అందుకుని విసురుగా బయటకు వెళ్ళిపోయాడు

ఈనాడు—

స్టేషను చాలా కోలాహలంగా ఉంది! ట్రెయినుకు బెల్లయింది! అందరూ నందడిగా ప్లాట్‌ఫారంమీద హడావుడి పడుతున్నారు! వరంగల్ పోదామని స్టేషనుకు వచ్చాను నేను స్టేషన్లో నియాన్ లైట్లు ప్రకాశిస్తున్నాయి అది భోజన సమయం! రైల్వే కాంటీను వాళ్ళు వరసలుగా భోజనం పళ్ళాలు నేర్పుగా ప్లాట్‌ఫారంమీద పేరుస్తున్నారు కొందరు సప్లయర్లు రకరకాల సామగ్రిని హోటలునుండి ప్లాట్‌ఫారంమీదకి జేరుస్తున్నారు!

ఇంకా బండి రాలేదు!

అపుడు చూశాను, రామారావును ప్రత్యేకించి పరిశీలనగా చూస్తేనే గానీ గుర్తుపట్టలేకపోయాను! రెండు చేతుల్లో కలిపి పది భోజనం పళ్ళాలను లాఘవంగా తెచ్చి బెంబలుమీద పెట్టి—ఎవరో తరుముతూన్నట్లు హోటల్లోకి అదృశ్యమైపోయాడు!

ఆ ఒక్క నిముషంలోనే మనిషి రూపాన్ని పరికించి చూశాను మొహం మీద వెంట్రుకలింకా అలాగే పడుతున్నాయి బాగా చిక్కిపోయాడు మొహం పాలిపోయింది తినడానికి సరయిన తిండి కరువైందని చూడగానే గ్రహించెయ్యవచ్చు!

బండి వచ్చింది—

అందరితోపాటు రామారావు భోజనం పళ్ళాలను కావలసిన ప్రయాణీకులకు అందిస్తున్నాడు పరుగెత్తిపోయి మంచి నీళ్ళందిస్తున్నాడు! నాకు కదలబుద్ధి గాక అట్లాగే చూస్తూ నుంచున్నాను అపుడే ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో నుండి ప్రయాణీకుడు రామారావును తిట్టడం చూశాను

"మనిషివికాదా, ఇడియట్—బిల్ కంప్లెయింట్— పిలవరా మీ కంట్రాక్టర్ని—!"

రామారావు అతనిమీద నీళ్ళు ఒలికినందుకు, కూరలో ఉప్పు ఎక్కువయినందుకు, అతి వినయంగా క్షమార్పణ జెప్పుకుంటున్నాడు దాదాపు కాళ్లు పట్టుకుని బ్రతిమిలాడినంత పనిజేస్తున్నాడు

ఫస్టుక్లాసు పాసింజరు శాంతించాడు! అప్పుడు నేను ఓమూల నిలబడి రామారావును పిలిచాను. అతను తలెత్తి నన్ను చూశాడు! చూసి వెంటనే గుర్తుపట్టాడు. చేతితో మొహంమీది చెమటను విదిలించి, "నమస్తే సార్" అని దగ్గరగా వచ్చాడు!

"ఏం రామారావ్? నేను గుర్తున్నానా!"?

అతను శుష్క మందహాసం చేశాడు.

"మీరు గుర్తులేకపోవడమేం సార్! బాగున్నారా!"

"ఆఁ."

అపుడే బండికి సిగ్నలు ఇచ్చారుగానీ, ఇంకా బండి స్టార్టవలేదు!

"రామారావ్! గుర్తుందా నీకు! పది సంవత్సరాలనాడు నేను నిన్ను సరిగా చదవకపోతే శిక్షించబోయాను. నా ప్రకృతికి శిక్ష విధించడం విరుద్ధం కాబట్టి చదువుకొమ్మని నిన్ను అనునయించాను బుజ్జగించాను! అపుడు నువు బాగా నా మాట విని చదువుకున్నట్లయితే యిప్పుడిలా ఉండకపోయేవాడివి? నేను నీ చెవి పట్టుకున్నందుకు ఆ రోజు అంత అవమాన పడ్డవాడివి? మరి ఈ రోజు"?

రామారావు క్షణందాకా ఏమీ మాట్లాడలేదు. గార్డు బండికి పచ్చలైటు చూపాడు!

"అవున్సార్! ఈనాడు, ఆనాడు తప్పు నాదికాదు! ఈ పది సంవత్సరాలూ ఆలోచించాను! ఆ దినం నేను మీతో పొగరుగా మాట్లాడినపుడు— మిమ్మల్ని కసిరినపుడు మీరెందుకు నా చెవి వదిలేశారు!? లాగి మొహంమీద నాలుగు తన్ని నన్ను క్లాసునుండి బయటకు పోసికుండా కట్టుదిట్టంచేసినట్లయితే నేనీ స్థితిలో ఉండకపోయేవాణ్ణి! నన్నిలా గాలికి వదిలేసినందుకు తప్పు నాదికాదు. మీది!"

నా బుర్ర పని చేయడంలేదు!

రైలు ఘీంకరిస్తూ ముందుకు కదులుతోంటే చటుక్కున ఓ పెట్టెలోకి ఎక్కాను. ప్లాట్‌ఫారాన్ని వెనక్కు నెట్టి వేస్తూ బండి ముందుకు కదులుతోంది.

రామారావు నావేపే చూస్తున్నాడు అతని కళ్ళలో నా మీద "కసి" ఎంత మోతాదులో ఉందో ఆ క్షణంలో నేను కనిపెట్టలేకపోయాను.

